## పెద్దలకు మాత్రమే

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ మొదటి పేజీ చదువుతున్నారు

చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మాగ్జైన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

## పి.భాస్కర్

# అర్థాలే వేరులే!

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు వేసుకోవచ్చు.

నేనా కంపెనీలో స్టెనోగ్రాఫర్‌గా చేరి ఆరేళ్ళయినా ఎప్పుడూ లేడీ ఆఫీసర్ దగ్గర పని చెయ్యలేదు. మా బాస్‌కి సౌదీ అరేబియాలో పెద్ద ఉద్యోగమొచ్చి వెళ్ళిపోతే ఆయన స్థానంలో వందన మిశ్రా అనే ఆవిణ్ణి పోస్టు చేసారు.

ఆవిడొచ్చి జాయినయ్యింది. ఆవిడ ఢిల్లీలో చదువుకుందని, ఇంతకుముందు మరో గవర్నమెంటాఫీసులో పనిచేసిందని, మా కంపెనీలో కొత్తగా చేరిందని ఆవిడ రాకముందే విన్నాను. ఆవిడ ఏ నలభయ్యో పడిలోనో ఉంటుందని ఊహించాను.

తీరా ఆవిడ వచ్చి జాయినయ్యేసరికి నా ఊహలన్నీ తారుమారయ్యాయి.

వందనామిశ్రాకు ఇరవై ఎనిమిదేళ్ళ వయసుంటుంది. మనిషి చాలా అందంగా ఉంటుంది. దబ్బపండురంగు శరీరంతో మనిషి పుష్టిగా ఉంటుంది. మొహంలో లేతదనం ఇంకా పోలేదు. చాక్లెట్ ఫేస్ కట్‌లా ఉంటుంది. షాంపూ చేసిన జుట్టు పట్టుదారాల్లా కిందకి వదిలేస్తుంది.

మొదటిరోజున ఆమె ఎదురుగా కూర్చుని ఆమెతో మాట్లాడుతుంటే పల్చటి పైట వెనకాల ఎత్తుగా ఉన్న గుండెల్ని గమనించకపోలేదు.

లోనెక్ జాకెట్ వేసుకుంది.

కంఠం కిందనుంచి కిందకి జారిన గీత— ఆ గీతమీద చెదిరినట్టు పడిన ఆమె మెళ్ళో సన్నటి గొలుసు...

ఫ్యాన్‌గాలికి నుదుటిమీద నాట్యం చేస్తున్న తల వెంట్రుకలు—

కాల్తాయేమోనని భయపెట్టే లిప్‌స్టిక్ పెదాలు— నల్లటికళ్ళు, కళ్ళల్లో ఉట్టిపడే ఉత్సాహం...

సభ్యత కాదని కళ్ళు పక్కకి తిప్పుకున్నాను.

త్వరలోనే నాకు ఆమె గురించి మరిన్ని వివరాలు తెలిసాయి.

ఆమె బాగా డబ్బున్న కుటుంబంలో పుట్టి పెరిగింది. మంచి చదువు చదువుకుని చిన్న వయసులోనే మంచి ఉద్యోగంలో చేరింది. ఢిల్లీలో ఉద్యోగం చేస్తుండగా స్వరూప్ అనే పెద్ద ఆఫీసర్ని ప్రేమించింది. అతను హైదరాబాద్‌లో ఓ గవర్నమెంటు కంపెనీకి ట్రాన్స్‌ఫరై వచ్చాడు. అందువల్ల ఆమెకూడా హైదరాబాద్‌లో ఉన్న మా కంపెనీలో చేరింది.

వందనా మిశ్రాకి మా కంపెనీ పెద్ద జీతంతోపాటు ఉండడానికో ఫ్లాట్, కారు యిచ్చారు. ఫ్లాట్‌లో ఆమె ఒంటరిగా ఉంటుంది. ఆమె ప్రియుడు వేరేచోట ఉంటాడు. వీళ్ళిద్దరూ తరచు కలుస్తుంటారు. రోజూ ఫోన్లో మాట్లాడుకుంటారు.

ఓసారి ఆమె ప్రియుడు స్వరూప్ వందనాని కలవడానికి మా ఆఫీసుకొస్తే నాకు పరిచయం చేసింది.

వందనా మిశ్రామీద బాస్‌గా నాకు చాలా మంచి అభిప్రాయం ఉంది. ఆమె నన్ను చాలా గౌరవంగా చూస్తుంది. సాయంత్రం ఆఫీసు అయిపోయేక ఒక్కక్షణం కూడా ఉండనియ్యదు. "టైమైపోయింది. మీరెళ్ళిపోండి" అంటుంది.

సాధారణంగా స్టెనోగ్రాఫర్ ఉద్యోగం చాలా చిరాకైంది. బాస్‌లు స్టెనోలను ఇంట్లో నౌకర్లలా చూస్తారు. సొంత పనులకోసం సతాయిస్తారు.

వందనా మిశ్రా సాధారణంగా స్వంత పనులు చెప్పదు. చెప్పినా వెళ్లి రావడానికి ఆటో డబ్బులు ఇచ్చి పంపుతుంది. కంపెనీ ఎడ్మినిస్ట్రేషన్ ఇన్‌ఛార్జిగా ఆమె చాలా మంచి పేరు తెచ్చుకుంది. ఎన్నాళ్ళనుంచో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల్ని వెంటవెంటనే పరిష్కరించింది.

ఎప్పుడూ నవ్వుతూ, హుషారుగా, చిరాకులు పరాకులు లేకుండా ఉండే ఆమె దగ్గరే పని చెయ్యడం నాకు చాలా ఆనందంగా ఉంటుంది. కాని ఆమె ఎదురుగా ఉన్నప్పుడు పల్చటి పైట వెనకాల ఎత్తుగా కనబడే రెండు కొండల్లాంటి వక్షోజాల మధ్య చీలిన గీతని చూడకుండా ఉండలేకపోయేవాణ్ని.

"మీ ఫ్యామిలీని తీసుకుని ఓరోజు మా ఇంటికి రండి" అంది ఓ రోజు.

"సారి మేడమ్ నాకింకా పెళ్లికాలేదు" అన్నాను.

"ఓ అయ్‌సీ" అంది.

రెండుమూడుసార్లు ఏవో పనుల

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు

మీద ఆమె ఫ్లాట్‌కి వెళ్ళడం జరిగింది.. ఆమె ఇల్లంతా ఎంతో అందంగా, శుభ్రంగా తీర్చిదిద్దినట్టుగా ఉంటుంది. షెల్ఫ్‌నిండా పుస్తకాలు— ఫ్రాయిడ్‌నుంచి జీపాల్‌సార్త్ వరకు ఎందరో రచయితల పుస్తకాలు. ఇంట్లో ఎప్పుడూ మందస్వరంతో సంగీతం వినిపిస్తూంటుంది.

ఆమె టేస్టుకి ఎంతో ముచ్చటపడ్డాను.

ఆర్నెల్లు గడిచిపోయాయి..

వందనే అందాన్ని రహస్యంగా ఆరాధిస్తున్నాననే నగ్న విషయం నాకు స్పష్టంగా తెలిసిపోయింది.

ఆరాధనకి మించి నా మనసు ముందుకి పోలేదు. అంతకుమించి వెళ్ళకూడదని నాకు తెలుసు. నేను ఆఫ్టరాల్ స్టెనోగ్రాఫర్ని. ఆమె అయిదువేలు జీతం తెచ్చుకునే పెద్ద ఆఫీసర్...

సడెన్‌గా ఓరోజు వందనాలో ఏదో మార్పు నాకు స్పష్టంగా తెలిసింది. చాలా మూడీగా, చిరాకుగా, కోపంగా ప్రవర్తించడం మొదలెట్టింది. ఆరోజంతా అన్నిటికీ విసుక్కుంటూనే ఉంది.

ఆమెలో హఠాత్తుగా కలిగిన మార్పుకి నాకు చాలా ఆశ్చర్యంవేసింది.

మర్నాడంతా మౌనంగా మూడీగా ఉంది. సాయంత్రం నాలుగంటలకి ఏదో ఫైల్ తీసికెడితే "మీరీ వేళ చాలా స్మార్ట్‌గా ఉన్నారు మిస్టర్‌రావ్" అంది. 'థాంక్స్' అని చెప్పి ఆమె రూంలోంచి బయటకి వచ్చాను.

నిజమే! స్వోత్కర్ష కాదుగాని— నేను స్మార్ట్‌గా ఉంటాను. ఎత్తుగా, ఎత్తుకి తగ్గ ఒళ్ళుతో సన్నటి మీసకట్టుతో నుదుటిమీద పడుతున్న జుట్టుతో అందంగా ఆకర్షణీయంగా ఉంటాను. ఎప్పుడూ శుభ్రమైన బట్టలు వేసుకుని టక్ చేసి కడిగిన మల్లెపువ్వులా ఉంటాను.

అదేరోజు సాయంత్రం అయిదుగంటలకి ఇంటర్‌కం బజర్ మోగింది.

"యస్ మేడమ్"

"మిస్టర్ రావ్— మీరీ వేళ రాత్రి ఎనిమిదిగంటలకి మా ఇంటికి డిన్నర్‌కి రావాలి. రాగలరా?"

"ఏదైనా విశేషమా మేడం?"

"అవును— ఈవేళ నా పుట్టినరోజు"

"ఓ అలాగా— విష్‌యూ వెరీ హ్యాపీ బర్త్‌డే"

"థాంక్స్ డిన్నర్‌కి..."


"తప్పకుండా వస్తా మేడం"

రూంకెళ్ళి శుభ్రంగా స్నానంచేసి తెల్లటి పైజమా లాల్చీ వేసుకుని మార్కెట్‌కెళ్ళి కాసిన్నిపళ్ళు, ఓ రెండు ఇంగ్లీషు నవలలు కొని వందన ఫ్లాట్‌కి సరిగ్గా ఎనిమిది గంటలకి చేరుకున్నాను.

బెల్‌నొక్కితే వందన వచ్చి తలుపు తీసింది.

"వెల్‌కమ్ మిస్టర్ రావ్... రండి"

61వ పేజీ చూడండి



## 56వ పేజీ తరువాయి

అని ఆహ్వానించింది. చాలా బెరుకుగా లోపలికి వెళ్ళి పళ్ళు, పుస్తకాలు అందించాను. హాలంతా కలియజూశాను.

ఆమె పుట్టినరోజు కాబట్టి స్వరూప్ కూడా వచ్చి ఉంటాడని ఊహించాను. కాని అతని జాడ ఎక్కడాలేదు. నేను సోఫాలో కూర్చుంటే నాకో కూల్ డ్రింక్ అందించి తనోటి తీసుకుని ఎదురుగా కుర్చీలో కూర్చుంది ఆమె. పల్చటి మేక్సీ వేసుకుంది. మంచుతెరలోంచి ఏదో ఆకారం కనిపిస్తున్నట్టు ఆమె పచ్చటి శరీరం లీలగా కనిపిస్తోంది. ఆమె వేసుకున్న బ్రా, పాంటీస్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. పల్చటి మేక్సీ ఆమె వక్షోజాల్ని, ఒంపు సొంపుల్ని దాచిపెట్టలేకపోతోంది. నేను ఓసారి అటువైపు చూసి మళ్ళీ నేలకేసి చూస్తున్నాను. కాసేపు ఆ కబుర్లు, ఈ కబుర్లు చెప్పుకున్నాం.

ఆమె లేచి వెళ్ళి వంటింట్లోంచి గిన్నెలు తెచ్చి టేబుల్‌మీద అమరుస్తోంది. ఆమె నడిచినప్పుడు కదిలే ఆమె సొంపులు పోయే అవయవాల అందాల్ని చూడకుండా ఉండలేకపోతున్నాను. ఓ పక్క భయంగాను, మరోపక్క ఆత్రంగాను ఉంది. ఒంట్లో రక్తం వేడెక్కి పరుగులు తీస్తోంది. కోరికలో నేను కాలిపోతున్నాను.

ఈ వేళ్టితో నా ఉద్యోగం పోవడం ఖాయమనిపించింది. కొసరి కొసరి వడ్డించి తినిపించింది. భోజనాలయ్యాక మళ్ళీ సోఫాలో నేను, కుర్చీలో వందనా కూర్చున్నాం.

మళ్ళీ దొంగచూపులు...

నేను ఆమె గుండెలకేసి చూస్తుండగా ఆమె నా కళ్ళల్లోకి చూసింది. నేను దొరికిపోయాను.

"మీకు ఇష్టమా?" అంది.

ఏమిటో తెలియదు. ఒక్క క్షణం ఆలోచించి.

"అవును" అన్నాను.

"నాతో రండి"

మౌనంగా ఆమెతో వెళ్ళాను. ఓమూలగా ఉన్న బెడ్‌రూం తలుపు తీసి లైటువేసింది. మంచంమీద తెల్లటి దుప్పటి, తెల్లటి దిండ్లు మంచంనిండా మల్లెపూలు. గదంతా సువాసనలతో



సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు


అదిరిపోతోంది.

నాకు మతిపోయింది.

నన్ను జబ్బపట్టుకుని తీసికెళ్లి మంచంమీద కూర్చోబెట్టింది. ఎదురుగా నిలబడి మేక్సీ తీసింది. మరోక్షణంలో



భారత దేశంలో అత్యధికంగా విక్రయ మవుతున్న పరుపు
**Kurl-on**®
దానికి తోడును కనుగొన్నది
**Kurlopillo**



సౌకర్యార్థకరమైన రాత్రులకు విజయం సాధించె ఎర్గంప్ర
ఇప్పుడు మీరు పందెం కాయవచ్చు

**KURLOPILLO**-చక్కటి సౌకర్యమైన దిండ్లు మెడకు, తలకు ఖచ్చితంగా సరిపోయే మేరకు ఆదరవు.

**KURLOPILLO** నిద్రించే ప్రతివ్యక్తి అవసరాలకు సరి పోతుంది గట్టి ఆదరవు కోరేవారికి కల్పన దిండ్లు. మెత్తదనం విశేష సౌకర్యం ఆశించేవారికి డ్రీంప్లవర్ దిండ్లు.

**KURLOPILLO** మానవ సౌకర్యం తన వ్యవహారం నిర్వహింప జేసినవారినుండి. **KURL-ON** ఉత్పత్తిదార్లు

**Kurlopillo & Kurl-on**®
**సంపూర్ణ విశ్రాంతియుత రాత్రులకు**
కర్నాటక కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్
మార్కెటింగ్ డివిజన్: ఇండస్ట్రీ హౌస్ 45, ఫెయిర్ ఫీల్డ్ రోడ్,
బెంగళూరు-560001 ఫోన్ : 72710, 70769

Available with all Kurl-on dealers.
**Area Sales Office:** 3-4-709, Narayanguda,
Hyderabad-500 029. Phone: 234560.
Dealership inquiries welcome from unrepresented areas.

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్ కథ
నాల్గవ పేజీ
చదువుతున్నారు
ఈ పేజీ అయిపోగానే
మాగ్‌జైన్ నుంచి
పేజీలు తొలగించి
మీ సెంటర్ సెన్సేషన్
కలెక్షన్ ఫైలులో
వేసుకోండి.

వంటిమీదనూలుపోగైనా లేకుండా....

నేను ఆవేశంతో కోరికలో కంపించిపోతున్నాను. ఏ భయాలు నన్ను వేరడంలేదు. ఆమెకు దగ్గరగా, ఇంకా దగ్గరగా జరిగి పోతున్నాను. తెల్లటి కుందేటి పిల్లలా ఉన్న ఆమె గుండెల మధ్య మొహం దాచుకున్నాను. మా ఇద్దరి మధ్య గాలి జొరబడకుండా ఆమె జాగ్రత్తపడుతోంది.

"ఈవేళ పుట్టినరోజన్నారు"

"అవును. పుట్టినప్పుడు మనిద్దరం ఇలాగే ఉన్నాంకదూ!" అని గలగలా నవ్వి నన్ను మరింత దగ్గరకి అదుముకుంది.

ఆ రాత్రంతా సరిగంగ స్నానాలు, స్వర్గసౌఖ్యాలు... ఒహ్ టేమిటి? యువ్వనానికి కొత్త నిర్వచనం చెప్పుకుని స్త్రీపురుషుల పుట్టుకకు కొత్త అర్థం వెతుక్కున్నాం.

సుర్యాదుదయమే అయిదుగంటలకి నిద్రలేపింది. స్నానం ముగించి బట్టలేసుకున్నాను. నా ఒళ్ళంతా ఇంకా మల్లెపూల వాసనతో నిండి ఉంది.

కాఫీయిచ్చి "ఇంక మీరు వెళ్ళండి. ఈ విషయం ఎక్కడేనా చెప్పినా, మళ్ళీ వనువు తీసుకున్నా మిమ్మల్ని, మిమ్మల్ని..." ఆపేసింది.

"ఓకే చెప్పను మేడమ్" అన్నాను.

మళ్ళీ ఆమే చెప్పింది

"మొన్నోరోజు స్వరూప్ ఫ్లాట్‌కి వెళ్ళాను. నేనా టైంలో వస్తానని అతను ఊహించలేదు. తలుపు లేసుకుంటే కిటికీలోంచి చూశాను. తనకి వంటచేసి పెట్టే పనిపిల్లతో శృంగారం సాగిస్తున్నాడు. అది చూసినప్పట్నుంచి నాలో ఏదో కసి...దాని ఫలితమే నా పుట్టినరోజు పండుగ"

విని ఊరుకున్నాను.

వెళ్ళడానికి లేచాను. ఆమె కూడా వచ్చి గుమ్మం దగ్గర—

"థాంక్స్‌ఫర్ ఎవ్విరిథింగ్... మెనీమెనీ థాంక్స్" అంది. నేను నవ్వి బైటికి వచ్చేసాను.

నేను ఆఫీసు కెళ్ళేసరికి నా టేబుల్‌మీద ఓ కాయితం ఉంది.

నన్ను సిటీలో ఉన్న సేల్స్ ఆఫీసుకి ట్రాన్స్‌ఫర్‌చేసారు. కాయితం తీసుకుని పాట పాడుకుంటూ మెట్లు దిగడం ప్రారంభించాను.

"ఆడవారి చేష్టలకి అర్థాలే వేరులే..."

**వచ్చేవారం**
**మరో సెంటర్ సెన్సేషన్*✱***